ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
శుక్రవారం 12, జూన్ 2026 www.prajajyothinews.com పేజీలు :10

## శ్రీకృష్ణయజుర్వేదక్రమపారాయణ పూర్వక ఆహానంకు ప్రభుత్వవిప్ కు ఆహ్వానం.



వేములవాడ,జూన్,11:ప్రజాజ్యోతి శ్రీ రాజరాజేశ్వర బ్రాహ్మణ సత్రం లో10తేదీ నుండి16వ తేదీ వరకు నిర్వహిస్తున్న శ్రీకృష్ణ యజు ర్వేద క్రమ పారాయణ పూర్వక సంపూర్ణ హవానంలో పాల్గొనాల ని వేములవాడ ఎమ్మెల్యేప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ ను వేముల వాడలోని ఎమ్మెల్యే క్యాంపు కా ర్యలయంలోగురువారం



# రికార్డు స్థాయిలో.. ధాన్యం కొనుగోలు

**-రైతుల ఖాతాల్లో రూ.1,018 కోట్లు జమ**
**-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు**

పెద్దపల్లి ప్రతినిధి జూన్ 11 ప్రజా జ్యోతి; ఈ రబీ సీజన్ లో పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా,రికార్డు స్థాయిలో ధాన్యం మరియు మొక్కజొన్న కొనుగోళ్లను పూర్తి చేసిందని ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారా వు వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందనడానికి ఈ కొనుగోళ్లే నిదర్శనమన్నారు.ఈ రబీ సీజన్ లో జిల్లా వ్యాప్తంగా మొత్తం334 కొనుగోలు కేంద్రాల ద్వారా రికార్డు స్థాయిలో 429921.మెట్రిక్ టన్ల వరి ధాన్యాన్ని విజయవంతంగా సేకరించామని,ఇందుకు గాను రైతులకు దాదాపు 1,018 కోట్ల 62 లక్షల రూపాయలను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి ఎలాంటి ఆలస్యం లేకుండా చెల్లించామని స్పష్టం చేశారు.గత ఏడాదితో పోలిస్తే ఈసారి పెద్దపల్లి జిల్లాలో సుమారు 29వేల మెట్రిక్ టన్ల ధాన్యం అదనంగా సేకరించినట్లు వివరించిన ఆయన,పెద్దపల్లి నియోజకవర్గం లో మొక్కజొన్నలు 5800 రైతుల

## బంగారుఆభరణాలు,మొబైల్ ఫోన్ దోపిడీ కేసును ఛేదించిన వేములవాడ టౌన్ పోలీసులు



### - ఇద్దరు నిందితుల అరెస్ట్

వేములవాడ,జూన్,11:ప్రజాజ్యోతి వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన బంగారు ఆభరణాలు మొబైల్ ఫోన్ దోపిడీ కేసును వేములవాడ టౌన్ పోలీసులు ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి బంగారు ముద్ద (గోల్డ్ శ్రీబఎజూ ) మరియు మొబైల్ ఫోన్ను స్వాధీనం చేసుకున్నారు.తేదీ 07-06-2026 న బాధితురాలు శ్రీమతి వొల్లెపు జ్యోతి, నివాసం అడ్డగుట్ట,

## మేడిపల్లిలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



మేడిపల్లి జూన్ 11ప్రజా జ్యోతి

జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని మేడిపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీలో చేరికల కార్యక్రమం కొనసాగుతోంది. మేడిపల్లి గ్రామానికి చెందిన పలువురు వార్డు సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేతవేణి రాజేష్, దోజ్ రాకేష్, తునికి రాజు, గడ్డ రాజశేఖర్,

## బాధితులకు భరోసా కల్పించేలా సేవలు అందించాలి



# నిజామాబాద్ ఏఎంసీ కార్యాలయంలో సాధారణ సమావేశం



కోనరావుపేట, జూన్ 11(ప్రజా జ్యోతి) కొనరావుపేట మండలం నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య అధ్యక్షతన పాలకవర్గ సాధారణ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆదాయ వ్యయాలను ఆమోదించుటకై అలాగే అభివృద్ధి పనుల కొరకై చర్చించరూ. నిజామాబాద్ మార్కెట్ కార్యాలయ ఆవరణలో ధాన్యం నిల్వ చేయడానికి ఒక గోదాము నాగారంలో ఒక గోదాము అలాగే కార్యాలయ ఆవరణలో నీరు నిలవకుండా ఉండడానికి మట్టి పోయడానికి చర్చించినట్లు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా నియామకమైన మానుక సత్యం ను మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులతో కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, డైరెక్టర్లు ముత్యాల శ్రీనివాస్, మందాల లింబయ్య, నాయన ప్రభాకర్ రెడ్డి, వెంగలి వెంకటేశం, గొట్టపర్తి లత ,అప్పాల నాగభూషణం, మ్యకల ప్రభాకర్, సాసల మల్లేశం, అజీమ్ పాషా, బాసెట్టి నాగరాజు, ఇస్లావత్ వాల్య నాయక్, ఉప్పుల రాజు ,కార్యదర్శి సత్యనారాయణ ,సిబ్బంది పాల్గొన్నారు.



# మచ్చలేని నాయకుడు మంత్రి శ్రీధర్ బాబు.. విమర్శలు సహించం

## – ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు న్యాతరీ శ్యాంసుందర్



సుల్తానాబాద్, జూన్ 11 : (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుపై అనవసర విమర్శలు చేయడాన్ని సహించబోమని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు న్యాతరీ శ్యాంసుందర్ హెచ్చరించారు. మంత్రి శ్రీధర్ బాబు రాజకీయ జీవితవంతా ప్రజాసేవకే అంకితమైం దని, ఆయనపై ఆధారాలు లేని ఆరోపణలు చేయడం రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. గురువారం న్యాతరీ శ్యాంసుందర్ మాట్లాడుతూ, మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని అన్నారు. ఐటీ, పరిశ్రమల రంగాల్లో తెలంగాణను దేశంలో అగ్రస్థానంలో నిలిపేందుకు మంత్రి నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారం, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, పెట్టుబడుల ఆకర్షణలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. కొంతమంది రాజకీయ లబ్ధి కోసం మంత్రి శ్రీధర్ బాబు ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న నాయకుడిపై అసత్య ప్రచారాలు చేయడం తగదని హితవు పలికారు. రాజకీయ విమర్శలు వాస్తవాల ఆధారంగా ఉండాలని, వ్యక్తిగత దూషణలు, నిరాధార ఆరోపణలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు నిజాయితీ, పారదర్శకతకు మారుపేరుగా నిలిచారని, ఆయనపై బురదజల్లే ప్రయత్నాలను ప్రజలే తిప్పికొడతారని శ్యాంసుందర్ పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అసత్య ప్రచారాలు కొనసాగితే కాంగ్రెస్ శ్రేణులు తగిన విధంగా ప్రజల్లోకి వెళ్లి వాస్తవాలను వెల్లడిస్తాయని హెచ్చరించారు. మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు విశేష ఆదరణ చూపుతున్నారని, అదే కొందరికి జీర్ణం కావడం లేదని న్యాతరీ శ్యాంసుందర్ విమర్శించారు. ప్రజల ఆశీర్వాదాలతో మంత్రి మరింత ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి: చెల్పూరి రాము



ఇల్లందకుంట, జూన్ 11(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము విమర్శిం చా రు. గురువారం ఇల్లందకుంట మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ, వర్షాకాల వ్యవసాయ సీజన్ ప్రారం భమై నప్పటికీ రైతు భరోసా నిధులను ఇప్పటి వరకు విడుదల చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రస్తుతం రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేసే కీలక దశలో ఉన్నారని, రైతు భరోసా నిధులు అందక సాగు పనులు ఆలస్యమవుతున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరానికి 15 వేల రైతు భరోసా అందిస్తామని హామీ ఇచ్చిందని, అయితే ఆ హామీని పూర్తిస్థాయిలో అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రైతుల ఖాతాల్లో వెంటనే ఎకరానికి 15 వేల చొప్పున రైతు భరోసా నిధులను జమ చేయాలని, వ్యవసాయానికి అవసరమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందుబాటులో ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు. రైతాంగానికి ఇచ్చిన అన్ని హామీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. రైతాంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం కొనసాగిస్తే తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని చెల్పూరి రాము హెచ్చరించారు.

# రెడ్డి సంఘం అధ్యక్షుడు కి సన్మానం



ఇల్లంతకుంట జూన్ 11(ప్రజజ్యోతి) ఇల్లంతకుంట మండలం వెల్జిపురం ఆదర్శ రెడ్డి సంఘం నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఓరం శివారెడ్డిని గ్రామ సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ పటేల్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శివారెడ్డితో పాటు ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన మందటి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన వంగపల్లి లక్ష్మారెడ్డిలను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలని సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుండ వెంకటేశం, దేశెట్టి బాబు చందర్, మూల బాల్ రెడ్డి, వంగపల్లి కనకారెడ్డి, ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, మందాటి బాల్ రెడ్డి, బొజ్జ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో ఆదర్శ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

ఇల్లంతకుంట జూన్ 11 (ప్రజజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని రహింఖన్ పేట ఆదర్శ కళాశాలలో ఇంటర్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు ఈరోజు విడుదలైన అడ్వాన్స్ సప్లీమెంటరీ మరియు ఇంప్రూమెంట్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ప్రథమ సంవత్సరంలో 89% మరియు ద్వితీయ సంవత్సరంలో 98% ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ గంగాధర్ గారు తెలిపారు. ఫెయిల్ అయిన విద్యార్థులకు వేసవిలో ప్రత్యేక తరగతులు నిర్వహించి ఈ ఘనత సాధించేలా కృషి చేసిన కాలేజీ లెక్చరర్ లకు అభినందనలు తెలిపారు.

# దొంగతుర్తిలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహణ

## -నిబంధనలు పాటించని 33 వాహనాలకు జరిమానాలు



ధర్మారం,జూన్11(ప్రజా జ్యోతి న్యూస్):ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామంలో గురువారం ఉదయం పోలీసు శాఖ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాహనాల తనిఖీలు చేపట్టి సరైన పత్రాలు లేని 30 ద్విచక్ర వాహనాలు,3 ఇతర వాహనాలకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్సై ఎం.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... గ్రామ ప్రజలకు గంజాయి,ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. అలాగే రోడ్డు భద్రతా నియమాలు పాటించడం,సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యత,మహిళలపై జరిగే నేరాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బసంత్‌నగర్ ఎస్ఐతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలు చట్టాలను గౌరవిస్తూ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని అధికారులు సూచించారు.

## శ్రీకృష్ణయజుర్వేదక్రమపారాయణ పూర్వక ఆహానంకు ప్రభుత్వవిప్ కు ఆహ్వానం.



**వేములవాడ,జూన్,11:ప్రజాజ్యోతి** శ్రీ రాజరాజేశ్వర బ్రాహ్మణ సత్రం లో 10తేదీ నుండి 16వ తేదీ వ రకు నిర్వహిస్తున్న శ్రీకృష్ణయజు ర్వేద క్రమ పారాయణ పూర్వక సంపూర్ణ హవానంలో పాల్గొనాల ని వేములవాడ ఎమ్మెల్యేప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ ను వేముల వాడలోని ఎమ్మెల్యే క్యాంపు కా ర్యలయంలోగురువారం రోజున బ్రాహ్మణ సేవ సంఘం అధ్యక్షులు మామిడిపల్లి వెంకటేశం ఆహ్వా నించారు ఈ కార్యక్రమం లో బుడెంగారి మ హేష్ పురాణం రాము ప్రతాప సుధాకర్ మునుగోటి రాజన్న గ ర్శకుర్తి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

## రామాలయానికి 10 గంటల భూమి విరాళం



**(కోరుట్ల రూరల్, ప్రజా జ్యోతి, జూన్ 11)** కోరుట్ల మండలంలోని ధర్మారం గ్రామనికి చెందిన న్యాత గంగారం సీతారామచంద్రస్వామి ఆలయానికి స్వతాగ 10 గుంటల భూమిని ఆలయ అభివృద్ధికి విరాళంగా ఇచ్చి భక్తి భావాన్ని చాటుకున్నారు కాగా అట్టి భూమి విలువ 15 లక్షలు గా ఉంటుందని 10 గుంటల భూమిని రామాలయం కమిటీ అభివృద్ధికి ఇవ్వడం ఆనందదాయమని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు వారు చేసిన మంచి పనికి గాను తమ వంతు శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ దోడ రంజిత్ రెడ్డి, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ముస్తాబాద్ మండల ఉపసర్పంచ్‌ల ఫోరమ్ సమావేశం



**ముస్తాబాద్, జూన్ 11(ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్ మండల ఉపసర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులు తాళ్ల విజయ్ రెడ్డి ఆధ్వర్యంలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులు కమలాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉపసర్పంచ్‌ల హక్కుల పరిరక్షణ కోసం అందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చా రు. అలాగే ఉపసర్పంచ్‌లకు గౌరవ వేతనం అందించడంతో పాటు గ్రామ పంచాయతీలలో జరిగే ప్రతి కార్యక్రమంలో వారికి తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఉపసర్పంచ్‌ల చెక్ పవర్‌ను రద్దు చేయను న్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఈ అంశంపై ప్రభుత్వం వెంటనే స్పందించి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 25న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించనున్న "హలో ఉపసర్పంచ్ -- చలో హైదరాబాద్" కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని ఉపసర్పంచ్‌లకు పిలుపునిచ్చా రు. ఈ సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాల ఉపసర్పంచ్‌లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారతదేశ దిశా దశ మార్చిన ప్రధాని మోదీ

### – బిజెపి నేతలు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి చింతం శ్రీనివాస్



**తిమ్మాపూర్ జూన్ 11 (ప్రజాజ్యోతి )** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో గురువారం రోజున నల్లగోండలోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 12 ఏళ్లలో భారతదేశ దిశ దశ ను మోడీ ప్రభుత్వం మార్చిందని,వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా దేశాన్ని అన్ని రంగాలలో దూసుకుపోయే విధంగా తీర్చిదిద్ది ,ప్రపంచంలోనే దేశానికి ఓ ప్రత్యేక గుర్తింపును తీసుకోచ్చిన ఘనత మోదికే దక్కుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి, తిమ్మాపూర్ మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం కేంద్రంలో 12 ఏళ్ల పాలనను పూర్తి చేసుకున్న నేపథ్యంలో భారత్‌లో అత్యధిక కాలం నిరంతరంగా ప్రధాని పదవిలో కొనసాగిన నాయకుడిగా దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న రికార్డును నరేంద్ర మోదీ అధిగమించి సరికొత్త చరిత్ర సృష్టించారని ,దేశాన్ని మరింత కాలం ప్రధాని మోదీ పరిపాలించడానికి , దేవుడుఆయురారోగ్యాలు ఇవ్వాలని ప్రార్థిస్తూ తిమ్మాపూర్ బిజెపి శ్రేణులు మోడీ పేరిట ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అర్చన చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, చింతం శ్రీనివాస్ లు మాట్లాడుతూ ప్రజా సేవ అనేది సుపరిపాలనకు అతిపెద్ద పరీక్ష అని, వినయం, అంకితభావంతో పనిచేసే వ్యక్తి మాత్రమే ప్రజల విశ్వాసాన్ని పొందగలుగుతారని, ప్రధాని మోదీ ఆ విశ్వాసాన్ని చురగోన్నారు కాబట్టే 12 ఏళ్లుగా దేశాన్ని విజయవంతంగా పరిపాలిస్తున్నారని తెలిపారు. గడిచిన 12 ఏళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ రూపురేఖలు మారాయన్నారు. ముఖ్యంగా యూపీఐ ద్వారా దేశంలో డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ వందే భారత్ రైళ్లు ,ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొన్ని కీలక సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందించడం, దశాబ్దాలుగా దేశాన్ని పట్టిపీడిస్తున్న అనేక సమస్యలకు ముగింపు పలకడం, చారిత్రక బిల్లుల కు పరిష్కారం చూపెట్టింది మోదీ ప్రభుత్వమేనన్నారు. ఈ ప్రోగ్రాంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర ,తిమ్మాపూర్ మండల బిజెపి నాయకులు గొట్టిముక్కల తిరుపతిరెడ్డి,బోనాల మోహన్,కనుగంటి మధుకర్ రెడ్డి, గడ్డం అరుణ్ ,బుర్ర శ్రీనివాసగౌడ్, రాఘవరెడ్డ, వేల్పుల ఓదలు యాదవ్, జాడి రాజు,దోనపాటి ప్రదీప్ రెడ్డి,కామోర వెంకటేశ్,గట్ట రాజు చింతం సుమన్, బాలగోని వెంకటేశ్,కాల్వ శ్రీనివాస్ ,జంగ సునిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాగినేడులో వైభవంగా పోచమ్మ బోనాలు

### –: భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించిన మున్నూరు కాపు కులస్తులు

**పెద్దపల్లి ప్రతినిధి జూన్ 11 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. గ్రామ దేవత అయిన పోచమ్మ తల్లికి మున్నూరు కాపు కులస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా బోనాల సమర్పణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఏటా ఆనవాయితీగా వస్తున్న సంప్రదాయాన్ని అనుసరిస్తూ, ఈ సంవత్సరం కూడా మున్నూరు కాపు కుల బాంధవులంతా కలిసికట్టుగా ఈ వేడుకను జరుపుకున్నారు. ఊరేగింపుగా తరలివచ్చిన మహిళలు ఉదయం నుంచే మున్నూరు కాపు కులస్తుల ఇళ్లలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు ఎంతో నిష్ఠతో కొత్త కుండలలో బోనం (అన్నం, పాలు, బెల్లంతో చేసిన ప్రసాదం) వండి, వాటిని వేప ఆకులు, పసుపు, కుంకుమలతో అందంగా అలంకరించారు. అనంతరం తలపై బోనాలతో, పోచమ్మను మెప్పించే పంబాలోల్లు మరియు డప్పు చప్పుళ్ల నడుమ ఊరేగింపుగా పోచమ్మ తల్లి ఆలయానికి తరలివచ్చారు. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్



సోమకుమార్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు."పోచమ్మ తల్లి చల్లని చూపుతో రాగినేడు గ్రామ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నాను. గ్రామం సస్యశ్యామలంగా వర్ధిల్లాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నట్లు సర్పంచ్ ఈ సందర్భంగా తెలిపారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు



**తంగళ్ళపల్లి జూన్11 (ప్రజా జ్యోతి)** ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడి ఆయురారోగ్యాల కోసం ప్రత్యేక పూజలు జరిపించారుభారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిన్నటితో 4399 రోజులు ఏకధాటిగా మూడుసార్లు ప్రధానమంత్రిగా,రెండు సార్లు ముఖ్యమంత్రిగా ప్రజా సేవలో నిరంతరం కొనసాగుతూ,దేశ ప్రజల సంక్షేమం మరియు దేశాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సందర్భంగా వారు ఆయురారోగ్యాలతో,దీర్ఘాయుష్షుతో ఉండాలని కోరుతూ తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని రామాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం బీజేపీ తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు శ్రీ వెన్నమనేని శ్రీధర్ రావు గారి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ సందర్భంగా నాయకులు,కార్యకర్తలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరింత కాలం దేశానికి సేవలందించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా జూకంటి అఖిల్,మండల ప్రధాన కార్యదర్శి ఇటికల రాజు,వార్డ్ మెంబర్ జిందం సంతోష్,చింతలఠాణ సర్పచ్ గుర్రం అనసవార్య,మహేందర్,జంగం కిషన్,కర్నె గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు

**–రైతుల ఖాతాల్లో రూ.1,018 కోట్లు జమ**

**–ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు**



**పెద్దపల్లి ప్రతినిధి జూన్ 11 ప్రజా జ్యోతి;** ఈ రబి సీజన్ లో పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా,రికార్డు స్థాయిలో ధాన్యం మరియు మొక్కజొన్న కొనుగోళ్లను పూర్తి చేసిందని ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందనడానికి ఈ కొనుగోళ్లే నిదర్శనమన్నారు. ఈ రబీ సీజన్ లో జిల్లా వ్యాప్తంగా మొత్తం 334 కొనుగోలు కేంద్రాల ద్వారా రికార్డు స్థాయిలో 429921.మెట్రిక్ టన్ల వరి ధాన్యాన్ని విజయవంతంగా సేకరించామని,ఇందుకు గాను రైతులకు దాదాపు 1,018 కోట్ల 62 లక్షల రూపాయలను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి ఎలాంటి ఆలస్యం లేకుండా చెల్లించామని స్పష్టం చేశారు.గత ఏడాదితో పోలిస్తే ఈసారి పెద్దపల్లి జిల్లాలో సుమారు 29వేల మెట్రిక్ టన్ల ధాన్యం అదనంగా సేకరించినట్లు వివరించిన ఆయన,పెద్దపల్లి నియోజకవర్గం లో మొక్కజొన్నలు 5800 రైతుల దగ్గర నుండి 26443 మెట్రిక్ టన్లమొక్కజొన్నను మార్కెట్ యార్డుల ద్వారా సుమారు కూడా కొనుగోలు చేశామని తెలిపారు.అకాల వర్షాల వల్ల ధాన్యం తడిసినా,రంగు మారినా ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుని,రైతుల వద్ద చివరి గింజ వరకు కొనుగోలు చేసిందని స్పష్టం చేశారు.భవిష్యత్తులో రైతులు పండించిన ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ ఉంచేందుకు పెద్దపల్లి నియోజకవర్గంలో 1.70 లక్షల మెట్రిక్ టన్ల సామర్థ్యం గల గోదాముల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామని ఎమ్మెల్యే విజయరమణారావు తెలిపారు.ఇందులో భాగంగా ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామంలో గిడ్డంగుల సంస్థ ద్వారా 20వేల మెట్రిక్ టన్ల సామర్థ్యంతో గోదాము పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని,సింగిల్ విండో ఆధ్వర్యంలో మరో 14వేల మెట్రిక్ టన్ల గోదాముకు భూమి కేటాయించామని చెప్పారు. రాబోయే రోజుల్లో ఓదెల మండలంలో 20వేల మెట్రిక్ టన్నుల, శ్రీరాంపూర్‌లో 2వేల మెట్రిక్ టన్నుల,పెద్దపల్లి మండలంలో 2వేల మెట్రిక్ టన్ల సామర్థ్యం గల గోదాముల నిర్మాణానికి టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.ఎటువంటి ప్రకృతి విపత్తులు వచ్చినా రైతులు ఇబ్బంది పడకుండా ధాన్యాన్ని భద్రపరుచుకోవడానికి ఈ గోదాములు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఇదే సమయంలో విపక్షాల తీరుపై ప్రభుత్వ విప్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.బీఆర్ఎస్,బీజేపీలు ప్రభుత్వంపై అనవసర విమర్శలు చేస్తూ రైతులను రెచ్చగొడుతున్నాయని మండిపడ్డారు. పెద్దపల్లి నియోజకవర్గానికి కాళేశ్వరం ప్రాజెక్టు నీటి వల్ల పంటలు పండలేదని,గతంలో జవహర్ లాల్ నెహ్రూ,ఇందిరా గాంధీ ల కాలంలో ప్రారంభమైన ఎస్ఆర్ఎస్పీ కెనాల్ నీటి ద్వారానే ఇక్కడి రైతులకు సాగునీరు అందిందని స్పష్టం చేస్తూ,కాళేశ్వరం ద్వారా ఏ ఊరికి నీళ్లొచ్చాయో సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం మేడిగడ్డ,అన్నారం బ్యారేజీల నిర్మాణంలో తీవ్ర లోపాలు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని, అందుకే బ్యారేజీలు కుంగిపోయాయని ఆరోపించారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం సెంట్రల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదికల ఆధారంగా శాస్త్రీయంగా మేడిగడ్డ బ్యారేజ్ రిపేర్ పనులను చేపడుతోందని వివరించారు.ప్రాజెక్టులపై అవగాహనతో మాట్లాడాలని ,సలహాలు ఇచ్చేందుకు మాజీ సీఎం కేసీఆర్ ని అసెంబ్లీకి రావాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఆహ్వానించినా ప్రతిపక్షాలు ముందుకు రావడం లేదని విమర్శించారు.జిల్లాలో ధాన్యం,మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియను ఇంత పకడ్బందీగా విజయవంతం చేసినందుకు జిల్లా కలెక్టర్ కు,ఐకేపీ మహిళా సంఘాల ప్రతినిధులకు మరియు వివిధ శాఖల అధికారులకు ప్రభుత్వ విప్ విజయరమణారావు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూర మల్లారెడ్డి,మాజీ జెడ్పిటిసి సారయ్య గౌడ్,సమా రాజేశ్వర్ రెడ్డి, రాండి తిరుపతి రెడ్డి, కొమ్ము పోచాలు, శ్రీగరి శ్రీనివాస్, అరె సంతోష్,మూల ప్రేమ్ సాగర్ రెడ్డి,నియోజకవర్గంలోని వివిధ గ్రామాల సర్పంచులు,ప్రజా ప్రతినిధులు,మున్సిపల్ కౌన్సిలర్లు,పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు భరోసా కల్పించేలా సేవలు అందించాలి

**–పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏసీపీ జి.కృష్ణ**

**–506 పిటిషన్ల పరిష్కారంపై సిబ్బందికి అభినందనలు**




**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 11 ప్రజాజ్యోతి** బాధితుల పట్ల సానుభూతితో, బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి సహాయ పోలీస్ కమిషనర్ (ఏసీపీ) జి. కృష్ణ మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బందికి సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఆయన స్టేషన్‌లోని రికార్డులు, కేసు ఫైళ్లు, నిర్వహణ విధానాలను క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం మహిళా పోలీస్ స్టేషన్ సీఐ రమేష్ బాబు, ఎస్ఐ ఏ. రాజమణితో పాటు ఇతర సిబ్బందితో సమావేశమై స్టేషన్ పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా కుటుంబ కలహాలు, గృహహింస, ఇతర సమస్యలతో స్టేషన్‌కు వచ్చే మహిళలు, బాధితుల పట్ల సిబ్బంది మృదువుగా వ్యవహరించాలని సూచించారు.కుటుంబ సమస్యలతో వచ్చే దంపతులకు సరైన కౌన్సిలింగ్ అందించి, పరస్పర అవగాహన పెంపొందించే దిశగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చే ఫిర్యాదులను సహనంతో విని, తొందరపాటు నిర్ణయాలు తీసుకోక ండా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.మహిళా పోలీస్ స్టేషన్‌కు ఇప్పటివరకు అందిన 506 పిటిషన్లను సమర్థవంత ంగా విచారించి పూర్తిస్థాయిలో పరిష్కరించడం అభినందనీయమని ఏసీపీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఐ రమేష్‌బాబు, ఎస్ఐ రాజమణి మరియు స్టేషన్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించి, ఇదే సేవా స్ఫూర్తితో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

## మండల పరిషత్ ఆవరణంలో గల ఓపెన్ జిమ్ పరికరాల మరమ్మతు పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

**– అతి త్వరలో వినియోగంలోకి రానున్న ఓపెన్ జిమ్**



**వేములవాడ,జూన్,11:ప్రజాజ్యోతి** వేములవాడ పట్టణంలోని ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ పరికరాల మరమ్మతు పనులను స్థానిక కౌన్సిలర్ అన్నారం శ్రీనివాస్ తో కలిసి మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పరిశీలించారు. పాడైపోయిన వ్యాయామ పరికరాలను సకాలంలో మరమ్మతు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ జిమ్ పరికరాల స్థితిగతులను పరిశీలించి, వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలు ప్రతిరోజూ వినియోగించే పరికరాలు కావడంతో భద్రతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. ఓపెన్ జిమ్ పరికరాలు మరమ్మతులు పూర్తయితే యువతతో పాటు పట్టణ ప్రజలకు కూడా ఆరోగ్య పరిరక్షణ కోసం సద్వినియోగం చేసుకుంటారని అన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు.

## మీర్జంపేట్ లో ఉపాధి హామీ కూలీల వద్ద బడిబాట కార్యక్రమం



**కాల్వ శ్రీరాంపూర్ జూన్ 11 (ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని .మీర్జంపేట్ గ్రామంలో. ఉపాధి హామీ పథకం పని వద్ద సర్పంచ్ పోచా లశైలజ సదానందం ఆధ్వర్యంలో. గురువారం రోజున బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యా యులు ఎం మాధవి .ఎం శ్రీనివాస్. ఫీల్డ్అసిస్టెంట్ రామిరెడ్డి రాజిరెడ్డి. సెక్రటరీ వేముల ప్రవీణ్ కుమార్. వార్డు సభ్యులు . ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## మెరు కుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాల జాతర



**మేడిపల్లి,జూన్11 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలోని మెరు కుల సంఘం ఆధ్వర్యంలో శ్రీ పోచమ్మ అమ్మవారి బోనాల జాతర భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకుని అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోతురాజుల విన్యాసాలు, డప్పు వాయిద్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మకిలి దాస్, దేశవేణి కృష్ణ, యువత, మహిళలు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అత్యంత క్లిష్టమైన సిజేరియన్‌ను విజయవంతం

**-పూర్తి ప్లాసెంటా ప్రీవియా కేసులో తల్లి, శిశువుకు తప్పిన ప్రాణాపాయం**

**- జిల్లా ఆసుపత్రి వైద్యులను అభినందించిన సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్**



**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 11 ప్రజాజ్యోతి ;** అత్యంత ప్రమాదకరమైన గర్భధారణ సమస్యగా పరిగణించే పూర్తి ప్లాసెంటా ప్రీవియా కేసులో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా సిజేరియన్ శస్త్రచికిత్స నిర్వహించి తల్లి, శిశువు ప్రాణాలను కాపాడారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం పెద్దరాతుపల్లి గ్రామానికి చెందిన 27 ఏళ్ల గర్భిణి గత కొంతకాలంగా జిల్లా ఆసుపత్రిలో యాంటీనేటల్ చెకప్‌లు చేయించుకుంటున్నారు. సాధారణ అల్ట్రాసౌండ్ స్కాన్‌లో ఆమెకు పూర్తి ప్లాసెంటా ప్రీవియా ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. అనంతరం నిర్వహించిన ఎంఆర్ఐ పరీక్షల్లో కూడా అదే నిర్ధారణ కావడంతో వైద్య బృందం అప్రమత్తమైంది. ప్రసవ సమయంలో తీవ్రమైన రక్తస్రావం సంభవించే ప్రమాదం ఉన్నందున జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ సూచనల మేరకు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. శస్త్రచికిత్స కోసం నాలుగు యూనిట్ల రక్తాన్ని సిద్ధంగా ఉంచి, అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వైద్యుల పర్యవేక్షణలో అత్యంత జాగ్రత్తగా నిర్వహించిన సిజేరియన్ శస్త్రచికిత్సలో రక్తస్రావాన్ని సమర్థవంతంగా నియంత్రించి, తల్లి మరియు శిశువును క్షేమంగా ఉంచడంలో వైద్య బృందం సఫలమైంది. ప్రస్తుతం తల్లి, శిశువు ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. ఈ విజయవంతమైన చికిత్సతో కుటుంబ సభ్యులు, బంధువులు ఆనందం వ్యక్తం చేస్తూ వైద్య బృందానికి, ఆసుపత్రి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ శస్త్రచికిత్సలో గైనకాలజిస్టులు డాక్టర్ మంజుల, డాక్టర్ శ్రీదేవి, అనస్తీషియా వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ కృష్ణవేణి పాల్గొన్నారు. క్లిష్టమైన కేసును విజయవంతంగా నిర్వహించిన వైద్య బృందాన్ని, ఆపరేషన్ థియేటర్ సిబ్బందిని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు.

## అమెరికాలో ప్రమాదానికి గురైన యువతికి పెరిక సంఘం ఆర్థిక సాయం

**-రూ.25 వేల చెక్కును అందజేసిన పెద్దపల్లి పట్టణ పెరిక సంఘం**



**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 11 ప్రజాజ్యోతి ;** అమెరికాలో ప్రమాదానికి గురైన లెగిశెట్టి శ్రీనివాస్ కుమార్తె చికిత్సకు ఆర్థిక సహాయం అందించేందుకు పెద్దపల్లి పట్టణ పెరిక సంఘం ముందుకొచ్చింది. రాష్ట్ర పెరిక సంఘం పిలుపు మేరకు పట్టణానికి చెందిన కుల బాంధవులు స్వచ్ఛందంగా విరాళాలు అందించారు. తక్కువ సమయంలో దాతల నుంచి సేకరించిన రూ. 25 వేల మొత్తాన్ని పెద్దపల్లి పట్టణ పెరిక సంఘం ప్రతినిధులు లెగిశెట్టి శ్రీనివాస్‌ను స్వయంగా కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ప్రమాదానికి గురైన యువతి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సహాయ కార్యక్రమానికి స్పందించిన దాతలకు సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో అవసరసమయంలో ఒకరికొకరు అండగా నిలవడం పెరిక సంఘం ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమ సంఘం జేఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బందెల రాజశేఖర్

**-..నియామక పత్రం అందజేసిన జాతీయ అధ్యక్షులు, మానసాని కృష్ణారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు తక్కెళ్ళపల్లి శ్రీనివాస్**

**-జర్నలిస్టుల సంక్షేమ సంఘం బలోపేతం కోసం కృషి చేయాలి**

**-మానసాని కృష్ణారెడ్డి**



**పెద్దపల్లి ప్రతినిధి జూన్ 11 ప్రజా జ్యోతి;** జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎంపికైన బందెల రాజశేఖర్ కు జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు తక్కెళ్ళపల్లి శ్రీనివాస్ అధికారికంగా నియామక పత్రం అందజేశారు. బుధవారం హనుమకొండలోని కాకతీయ యూనివర్సిటీ క్రాస్ రోడ్డు జంక్షన్ వద్ద ఉన్న జెఎస్ఎస్ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు తక్కల్లపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన ప్రత్యేకమైన రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఇటీవల హనుమకొండలో జరిగిన రాష్ట్ర ప్రథమ సదస్సులో ఎన్నికైన కొంతమంది రాష్ట్ర కమిటీ సభ్యులకు ఈ సమావేశం సందర్భంగా జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి చేతుల మీదుగా అధికారికంగా నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా మానసాని కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమ సంఘం బలోపేతానికి రాష్ట్ర కమిటీ సభ్యులు కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా జర్నలిస్టుల సంక్షేమం కోసం వారి హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం , పక్షాన పోరాటం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శులు తొగరి పవన్, శాసనాల సురేష్‌లకు నియామక పత్రాలు అందజేశారు.

**త్వరలోనే పెద్దపల్లిలో జెఎస్ఎస్ రాష్ట్రస్థాయి సమావేశం...బందెల రాజశేఖర్**

జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎంపిక చేసి నియామక పత్రం అందజేసిన జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు తక్కలపల్లి శ్రీనివాసరావుకు నూతనంగా ఎన్నిక బడిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బందెల రాజశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమ సంఘం బలోపేతం కోసం కృషి చేస్తానని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తానని, త్వరలోనే ఉమ్మడి కరీంనగర్ జిల్లాలకు సంబంధించి పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జె ఎస్ ఎస్ రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లుగా ఈ సమావేశానికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు హాజరుకారున్నట్లుగా తెలిపారు.

## గోపా ఆధ్వర్యంలో పదోతరగతి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

**-జూన్ 13వరకు గౌడ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి**




**పెద్దపల్లి ప్రతినిధి , జూన్ 11 ప్రజాజ్యోతి;** పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన గౌడ విద్యార్థులను ప్రోత్సహించేందుకు గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) ముందుకొచ్చింది. పెద్దపల్లి జిల్లాకు చెందిన పదో తరగతి విద్యార్థుల్లో 500కు పైగా మార్కులు సాధించిన వారికి ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు వెల్లడించారు. పురస్కారాలకు అర్హులైన విద్యార్థులు తమ మార్కుల మెమోలు మరియు అవసరమైన వివరాలను జూన్ 13 మధ్యాహ్నం 12 గంటలలోపు మంద రమేష్‌గౌడ్ (9849309888), కొక్కిస దేవేందర్‌గౌడ్(998919842)లకు పంపించాలని సూచించారు. గడువులోగా అందిన దరఖాస్తులను మాత్రమే పరిశీలించి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు జూన్ 14న ఉదయం 10 గంటలకు గోదావరిఖనిలోని సాయిలీలా రెసిడెన్సీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో పురస్కారాలు, షీల్డ్స్ ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, గౌడ సంఘ నాయకులు, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తి పెంపొందించడం, ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ పేర్కొంది. ఈ సమావేశంలో గోపా జిల్లాఅధ్యక్షులు మంద రమేష్‌గౌడ్, ప్రధాన కార్యద ర్శి బందారపు యాదగిరిగౌడ్, కోశాధికారి కొక్కిస దేవేందర్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు అద్దగుంట రాజేందర్‌గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శి బుర్ర తిరుపతిగౌడ్, సంయుక్త కార్యదర్శి అంతటి చిరంజీవిగౌడ్, తిరుమల సురేందర్‌గౌడ్, కార్యవర్గ సభ్యులు బైరగోని రవీందర్‌గౌడ్, మంద శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శికి ఘన సన్మానం



**కథలాపూర్, జూన్ 11(ప్రజాజ్యోతి):** కథలాపూర్ మండలం సిరికొండ గ్రామ పంచాయతీ కార్యదర్శి నర్సారెడ్డికి బదిలీ సందర్భంగా గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా నర్సారెడ్డి కోరుట్ల మండలంలోని మోహనరావుపేట గ్రామ పంచాయతీకి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, గ్రామ పెద్దలు ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి సత్కరించారు. సిరికొండ గ్రామంలో విధులు నిర్వహించిన కాలంలో గ్రామాభివృద్ధికి కృషి చేయడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించినందుకు పలువురు ప్రశంసించారు. కార్యదర్శి నర్సారెడ్డి మాట్లాడుతూ, తనకు సహకరించిన గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కొత్త బాధ్యతలను కూడా అదే అంకితభావంతో నిర్వహిస్తానని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో, ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఫెర్టిలైజర్ దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు

## – నకిలీ విత్తనాల విక్రయాలపై కఠిన చర్యలు: డీఏవో శ్రీనివాస్



**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 11 ప్రజాజ్యోతి;** రానున్న వర్షాకాల సాగు సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని పెద్దపల్లి పట్టణంలోని పలు ఎరువులు, విత్తనాల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి (డీఏవో) శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్లు, విక్రయ రికార్డులు, లైసెన్స్ వివరాలను పరిశీలించారు. దుకాణ యజమానులు ఎప్పటికప్పుడు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని డీఏవో సూచించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని, వర్షపాతం పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగు చేపడితే మెరుగైన దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన యూరియా సరఫరా చేసేందుకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. వ్యవసాయ శాఖ సూచనలను పాటిస్తూ శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టాలని రైతులకు సూచించారు. నకిలీ విత్తనాలు లేదా నాసిరకం వ్యవసాయ ఉత్పత్తులు విక్రయించినట్లు తేలితే సంబంధిత డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. షాపుల లైసెన్సులను రద్దు చేయడంతో పాటు క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని స్పష్టం చేశారు. రైతులు అనుమానాస్పద విత్తనాలు లేదా ఎరువుల విక్రయాలపై వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

# ప్రభుత్వ పాఠశాల్లోనే నాణ్యమైన విద్య...

## – బడిబాట కార్యక్రమంలో ఇటిక్యాల సర్పంచ్ నీరటి శ్రీనివాస్, జిల్లా ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి



**రాయికల్, జూన్ 11 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ఇటిక్యాల గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, జగిత్యాల జిల్లా ఆత్మ చైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి లు అన్నారు. ఇటిక్యాల ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో వారు పాల్గొని విద్యార్థుల చేర్పును పెంచేందుకు ఉపాధ్యాయ బృందంతో కలిసి ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇటిక్యాల గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను రక్షించుకోవాల్సిన బాధ్యత గ్రామస్తులందరు తమ బాధ్యత గా తీసుకోవాలని అన్నారు. గ్రామస్తులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదిన వారే ఉన్నత పదవులు, ఉన్నత శిఖరాలు అదిరోహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్, రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, గాజెంగి రాజేశం, హన్మంతరావు, ఎద్దండి రమేష్ రెడ్డి, స్వర్ణలత, రాజం తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లిలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**మేడిపల్లి జూన్ 11 ప్రజా జ్యోతి**

జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని మేడిపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీలో చేరికల కార్యక్రమం కొనసాగుతోంది. మేడిపల్లి గ్రామానికి చెందిన పలువురు వార్డు సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేతవేణి రాజేష్, దోజ్ రాకేష్, తునికి రాజు, గడ్డ రాజశేఖర్, కుడుదుల వంశీ, రణవేణి గంగారెడ్డి, చిపిరిశెట్టి గంగాశేఖర్, మెట్టు నాగరాజు, బుక్కి రాజశేఖర్‌లకు ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మదం వినోద్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏనుగు రమేష్ రెడ్డి, బొంగోని రాజా గౌడ్, మేదరి లాజర్, ఊరుమడ్ల నర్సయ్య, మార్గం నర్సారెడ్డి, బలగం రాజేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌కు కఠిన శిక్ష.. వ్యక్తికి నెల రోజుల జైలు

**సుల్తానాబాద్, జూన్ 11: (ప్రజా జ్యోతి)** మద్యం సేవించి వాహనం నడిపి పలుమార్లు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన ఓ వ్యక్తికి కోర్టు నెల రోజుల జైలు శిక్ష విధించింది. సుల్తానాబాద్ పట్టణంలోని మార్కండేయ కాలనీకి చెందిన సల్ల కుమార్ అనే వ్యక్తి తరచూ మద్యం మత్తులో వాహనం నడుపుతూ పోలీసులకు చిక్కుతున్న నేపథ్యంలో పోలీసులు ప్రత్యేకంగా గుర్తించి చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో సుల్తానాబాద్ ఎస్సై చంద్రకుమార్ నిందితుడిని కోర్టులో హాజరుపర చగా, కేసును విచారించిన మెజిస్ట్రేట్ దుర్గం గణేష్ నిందితుడికి నెల రోజుల జైలు శిక్ష విధించారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అమాయకుల ప్రాణాలు ప్రమాదంలో పడటమే కాకుండా, ప్రమాదాల్లో బాధిత కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఏర్పడతాయని అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ నేరాన్ని పోలీసులు ఏమాత్రం ఉపేక్షించబోరని, తాగి వాహనాలు నడిపే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించా రు. రోడ్డు భద్రత అందరి బాధ్యత అని పేర్కొన్న ఆయన, వాహనదార ు లు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరిం చాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు సిబ్బంది రేణుక, దేవరాజులను సీఐ ప్రత్యేకంగా అభినందించారు. ప్రమాదాల నివారణ కోసం సుల్తానా బాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు మరింత విస్తృతంగా నిర్వహిస్తామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు.

## వేములవాడ సబ్-డివిజన్ పోలీసు అధికారులతో ఏస్ పి మహేష్,బీ,గీతే సమీక్ష సమావేశం



**వేములవాడ,జూన్,11:ప్రజాజ్యోతి** వేములవాడ సబ్–డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తులో ఉన్న కేసుల పురోగతి, నాన్–బెయిలబుల్ వారెంట్ల అమలు, పోలీసు సిబ్బంది పనితీరు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నమోదయ్యే ప్రతి కేసులో పారదర్శకంగా, నిష్పాక్షికంగా దర్యాప్తు నిర్వహించి నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న పాత కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను గుర్తించి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల్లో అవసరమైతే న్యాయ సలహాలు తీసుకుని దర్యాప్తును వేగవంతం చేయాలని పేర్కొన్నారు. పెండింగ్ నాన్–బెయిలబుల్ వారెంట్ల అమలుపై ప్రతిరోజూ పర్యవేక్షణ నిర్వహించి, నిందితుల అరెస్టులో నిర్లక్ష్యానికి తావివ్వవద్దని స్పష్టం చేశారు. పోలీసుల ప్రవర్తనే శాఖ ప్రతిష్ఠను నిర్ణయిస్తుందని, విధుల నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రతి సీఐ , ఎస్.ఐ తమ పరిధిలో స్థానిక ఇంటెలిజెన్స్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి ముందస్తు సమాచార సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ పోలీసు శాఖపై విశ్వాసాన్ని పెంపొందించేలా పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈసమావేశంలో డిఎస్పీ లు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు , సి.ఐ లు వీరప్రసాద్, శ్రీనివాస్, మధుకర్, ఎస్.ఐ లు కిరణ్ కుమార్,రమాకాంత్, రమేష్, రామ్మోహన్, ప్రేమనందం, మోతిరాం, సిబ్బంది పాల్గొన్నారు.

## కరీంనగర్ 49వ డివిజన్‌లో నూతన ఓపెన్ జిమ్ ప్రారంభం



కరీంనగర్ కార్పొరేషన్, జూన్ 11(ప్రజాజ్యోతి):- కరీంనగర్ నగరంలోని 49వ డివిజన్ (విద్యానగర్) పరిధిలోని న్యూ కురుమవాడలో నూతనంగా ఏర్పాటు చేసిన 'ఓపెన్ జిమ్'ను మేయర్ కొలగాని శ్రీనివాస్ , డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు లు ప్రారంభించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపునిచ్చిన 'ఫిట్ ఇండియా' నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకుని, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక సహకారంతో, సీఎస్ఆర్ నిధులను వెచ్చించి నగరంలో ఈ సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు అనంతరం విద్య నగర్ లోని న్యూ కురుమవాడలో శ్రీ బద్ది పోచమ్మ దేవాలయాన్ని సందర్శించి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 49వ డివిజన్ కార్పొరేటర్ ఎన్నం లక్ష్మి, 48వ డివిజన్ కార్పొరేటర్ కర్రే పద్మ, 47వ డివిజన్ కార్పొరేటర్ గాజ రమలతో పాటు పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సవాళ్లను దాటి ధాన్యం తరలింపు: రైతు పక్షపాతిగా నిలిచిన సర్పంచ్ రాజగోపాల్ రావు!



బీర్‌పూర్, జూన్ 11 (ప్రజా జ్యోతి): బీర్ పూర్ మండలంలోని తుంగూర్ గ్రామంలో ఈ ఏడాది వడ్ల కొనుగోలు ప్రక్రియ రికార్డు స్థాయిలో అత్యంత వేగవంతంగా పూర్తయింది. ప్రారంభంలో ఎదురైన రవాణా ఇబ్బందులు, లారీల కొరతను అధిగమించడానికి సర్పంచ్ రాజగోపాల్ రావు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. అధికారులతో నిత్యం చర్చిస్తూ, లారీలతో పాటు ప్రత్యామ్నాయంగా ట్రాక్టర్లను ఏర్పాటు చేసి ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించారు. అకాల వర్షాలు, విమర్శలు ఎదురైనప్పటికీ వాటన్నిటినీ తట్టుకుంటూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగి గ్రామస్తులచే 'గ్రామ చాణక్యుడు' అనిపించుకున్నారు. కొనుగోళ్ల ముగింపు సందర్భంగా రాత్రింబవళ్లు శ్రమించిన హమాలీలను శాలువాలతో ఘనంగా సత్కరించి, మిఠాయిలు తినిపించి రాజగోపాల్ రావు తన ఉదారతను చాటుకున్నారు. ఒక రైతు బిడ్డగా సాటి రైతులను, కష్టపడే కార్మికులను గౌరవించిన సర్పంచ్ నాయకత్వంపై తుంగూరు రైతాంగం వేనోళ్ల ప్రశంసలు కురిపిస్తోంది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ముప్పాల రామచంద్రరావు, ఉప సర్పంచ్ లింగన్న, కందనకుంట గ్రామ సర్పంచ్ నర్సయ్య, మరియు గ్రామ వార్డు మెంబర్లు రాజశేఖర్, తిరుపతి, లక్ష్మణ్, శ్రీనివాస్ , మహేష్, శ్రీనివాస్ గ్రామ కార్యదర్శి మల్లికార్జున్, జిపిఓ రఫిక్, సీఈఓ తిరుపతి, దోసరపు బుచ్చన్న, కిషన్, రాజు, మరియు రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్ కోసం ముందడుగు..

### – పల్లి మక్తలో చెట్ల కొమ్మల తొలగింపు



కొనరావుపేట, జూన్.11(ప్రజాజ్యోతి) పల్లి మక్త: గ్రామానికి బస్సు రాకపోవడంతో ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పల్లి మక్త ఉప సర్పంచ్ వాసంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రహదారికి ఇరువైపులా అడ్డంకిగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించారు. మరో వారం రోజుల్లో పాఠశాలలు, కళాశాలలు ప్రారంభం కానుండటంతో విద్యార్థుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామానికి వచ్చే కనగర్తి బస్సు సజావుగా రాకపోకలు సాగించేలా రహదారిని పరిశుభ్రం చేసి, చెట్ల కొమ్మలను తొలగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జిన్న అనూష అనిల్ కుమార్, వార్డు సభ్యులు,మొకనపెల్లి బాలరాజు ,గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో గ్రామపంచాయతీ ఎప్పుడూ ముందుంటుందని వారు తెలిపారు. గ్రామంలో బస్సు సౌకర్యం పునరుద్ధరించి విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులకు ప్రయాణ సౌకర్యం కల్పించాలని గ్రామపంచాయతీ ప్రతినిధులు సంబంధిత అధికారులను కోరారు. ప్రజల సమస్యలపై వెంటనే స్పందించి చర్యలు చేపట్టిన ఉప సర్పంచ్ వాసంపల్లి శ్రీనివాస్‌ను గ్రామస్తులు అభినందించారు.

# బంగారు ఆభరణాలు, మొబైల్ ఫోన్ దోపిడీ కేసును ఛేదించిన వేములవాడ టౌన్ పోలీసులు

### – ఇద్దరు నిందితుల అరెస్ట్




వేములవాడ, జూన్,11:ప్రజాజ్యోతి వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన బంగారు ఆభరణాలు మొబైల్ ఫోన్ దోపిడీ కేసును వేములవాడ టౌన్ పోలీసులు ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి బంగారు ముద్ద (గోల్డ్ బ్రిఇజూ ) మరియు మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. తేదీ 07-06-2026 న బాధితురాలు శ్రీమతి వొల్లెపు జ్యోతి, నివాసం అడ్డగుట్ట, తుకారాంగేట్, సికింద్రాబాద్, వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కొద్ది నెలల క్రితం పరిచయమైన వ్యక్తి తన ఇంట్లో జరుగుతున్న ఫంక్షన్ (పట్నం) కార్యక్రమానికి రావాలని ఆహ్వానించడంతో ఆమె 06-06-2026 న వేములవాడకు వచ్చింది. రాత్రి సమయంలో నందికమాన్ వద్దకు చేరుకున్న అనంతరం ఇద్దరు వ్యక్తులు ఆటోలో ఆమెను సమీపంలోని కొండ ప్రాంతానికి తీసుకెళ్లి బలవంతంగా మద్యం తాగించి, ఆమె మెడలో ఉన్న బంగారు పుస్తెలు, గుండ్లు మరియు రెడ్‌మీ మొబైల్ ఫోన్‌ను అపహరించి పరారయ్యారు. ఈ మేరకు వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం. 305/2026 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తు సందర్భంగా సాంకేతిక ఆధారాలు, సమాచార సేకరణ మరియు క్షేత్ర స్థాయి విచారణల ఆధారంగా తేదీ 10-06-2026 న వేములవాడ ఎస్ఆర్ఆర్ జాతర గ్రౌండ్ వద్ద నిందితులు బొడసు అశోక్ (ఎ1) మరియు దండగుల ప్రవీణ్ (ఎ2)లను అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించారు. నిందితులు దోపిడీ చేసిన బంగారు పుస్తెల తాడును కరిగించి తయారు చేసిన బంగారు గడ్డను (ఇవఅస్త్రష్ట్ర శీట 3.6 గ్రాములు) మరి యు నేరానికి సంబంధించిన మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు బాధితురాలిని దోచుకోవడమే కాకుండా, ప్రతిఘటిస్తే గొంతు నులిమి హత్య చేయాలనే ఉద్దేశంతో ముందస్తు ప్రణాళికతో వ్యవహరించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. జిల్లా పోలీసు అధికారి మార్గ దర్శకత్వంలో ఈ కేసును త్వరితగతిన ఛేదించిన ఎస్ఐ శ్రీ రామ్మోహన్, పీసీ గోపాల్, పీసీ ఇమ్రాన్ కేసు దర్యాప్తులో పాల్గొన్న పోలీసు సిబ్బందిని ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, వేములవాడ టౌన్ ఆధ్వర్యంలో శ్రీనివాసులు డిఎస్పి వేములవాడ అభినందించారు. వారి చొరవ, నిబద్ధత మరియు సమర్థవంతమైన పోలీసింగ్ కారణంగా నిందితులను త్వరగా గుర్తించి అరెస్ట్ చేయడం సాధ్యమైందని ప్రశంసించారు.

# సీసీ రోడ్లు, డ్రైనేజీలకు రూ.80 లక్షల నిధులు

భీమారం, జూన్ 11 ప్రజా జ్యోతి భీమారం మండలంలోని పలు గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం కోసం రూ. 80 లక్షల నిధులను రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంజూరు చేశారు. ఈ సందర్భంగా మండల, గ్రామ ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్న ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో ఈ నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ఆయన లక్ష్యంగా పనిచేస్తున్నారని కొనియాడారు.

# చివరి దశ ధాన్యం కొనుగోళ్లను త్వరగా పూర్తి చేయాలి: జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**బీర్‌పూర్, జూన్ 11 (ప్రజా జ్యోతి):** జగిత్యాల జిల్లాలో చివరి దశకు చేరుకున్న వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, త్వరగా పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన బీర్‌పూర్ మండల కేంద్రంతో పాటు నరసింహులపల్లి గ్రామాల్లోని వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు. కేంద్రాల్లో ధాన్యం నిల్వలు, తూకాలు, రవాణా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం తూకం, నిల్వ మరియు రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చూడాలన్నారు. మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అకాల వర్షాలు ఉన్నందున కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం కొనుగోలు చేసి వెనువెంటనే రైస్ మిల్లులకు తరలించాలని, వర్షాలకు కొనుగోలు చేసిన ధాన్యం తడవకుండా తగిన చర్యలు తీసుకోవాలని, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్.డి.వో మధుసూదన్, తహసిల్దార్, ఎంపిడివో, ఎంపివో, సివిల్ సప్లై అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రామాలయంలో బిజెపి నాయకుల ప్రత్యేక పూజలు

**చొప్పదండి, జూన్ 11 (ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ చొప్పదండి పట్టణ శాఖ ఆధ్వర్యంలో, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ చరిత్రలోనే అత్యధిక రోజులు (4399 రోజులు) ప్రధానమంత్రిగా దేశానికి సేవలందించిన నాయకుడిగా చరిత్రలో నిలిచిన సందర్భంగా, అలాగే దేశానికి మరిన్ని సంవత్సరాలు వారి సేవలు అందాలని ఆకాంక్షిస్తూ చొప్పదండి పురాతన రామాలయం ఆలయంలో గురువారం ప్రత్యేక అర్చన, పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, ప్రజా సంక్షేమం, దేశ భద్రత, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రపంచ వేదికపై భారతదేశ ప్రతిష్ఠను మరింత పెంచడంలో మోదీ పాత్ర విశేషమని పేర్కొన్నారు. ఈ ప్రత్యేక పూజ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, పట్టణ ప్రధానకార్యదర్శిలు జిట్టా కుమార్, చల్లా అనూష్, మాజీ పట్టణ



అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్, ఉపాధ్యక్షులు అర్దవెల్లి శ్రీనివాస్, కోటగిరి ప్రశాంత్ పాల్గొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంపూర్ణ ఆరోగ్యంతో దేశానికి మరింత కాలం సేవలందించాలని ప్రార్థనలు చేశారు.

# నిమ్స్‌లో చికిత్స కోసం రెండు లక్షల యాభై వేల రూపాయల యల్ ఓ సీ అందజేత



**–కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు**

**గంభీరావుపేట జూన్ 11 ( ప్రజా జ్యోతి);** కిడ్నీ సమస్య తో బాధపడుతున్న గంభీరావుపేట మండలం శ్రీగాథ గ్రామానికి చెందిన బందెల శంకరయ్య కు మంజూరీ అయిన రెండు లక్షల యాభై వేల రూపాయల సీ ఎం ఆర్ ఎఫ్ ఎల్ ఓ సి నీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు గురువారం రోజున అందజేశారు. వ్యాధి చికిత్స కోసం ఆర్థికం గా ఇబ్బంది పడుతున్న శంకరయ్య పరిస్థితినీ కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గం ఇంచార్జి కే కే మహేందర్ రెడ్డి ,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గార్ల దృష్టికీ తీసుకపోవడం తో వెంటనే స్పందించిన వారు రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్ ఓ సి నీ ముఖ్యమంత్రి కార్యాలయం నుండి మంజూరు చేశారని పర్శ హన్మాండ్లు తెలిపారు, మంజూరుకి సహకరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మరియు కే కే మహేందర్ రెడ్డి గార్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బందెల రాజు,నాయకులు బందెల ప్రదీప్,గౌరినేని శ్రవణ్ రావు,పర్శ శ్రీనివాస్,వేముల వెంకట్ గౌడ్,బందెల ప్రకాష్,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ బావిలో మునిగి వ్యక్తి మృతి

**– రాయికల్ పట్టణం భీమన్నవాడలో విషాదం**

**రాయికల్, జూన్11 (ప్రజాజ్యోతి)** రాయికల్ పట్టణంలోని భీమన్నవాడకు చెందిన చిక్యాల రాజం (40), తండ్రి పోశాలు, ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో మునిగి మృతి చెందిన ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. పోలీసుల వివరాల ప్రకారం, చిక్యాల రాజం తన బంధువుల అంత్యక్రియలకు హాజరయ్యాడు. అక్కడ బంధువులతో కలిసి మద్యం సేవించిన అనంతరం, స్నానం చేయడానికి ఇందిరానగర్ శివారులో ఉన్న ఉడత గంగరాజుకు చెందిన వ్యవసాయ బావి వద్దకు వెళ్లాడు. ఈ క్రమంలో బావిలో స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు నీటిలో మునిగి ఊపిరాడక మృతి చెందినట్లు తెలిసింది. మృతుడి భార్య చిక్యాల చంద్రకళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు రాయికల్ ఏఎస్ఐ సైఫుద్దీన్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు వెల్లడించారు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కరెంట్ షాక్‌తో చేపల వేట విషాదం.. యువకుడు మృతి

**రాయికల్, జూన్ 11 (ప్రజా జ్యోతి)** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన పల్లపు శేఖర్ (37), తండ్రి నరసయ్య, చేపలు పట్టేందుకు సమీపంలోని వాగుకు వెళ్లి ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌కు గురై మృతి చెందిన విషాద సంఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం, శేఖర్ చేపలు పట్టేందుకు మోటారు స్టార్టర్ డబ్బాలోని ఫ్యూజ్‌కు కరెంట్ వైర్‌ను అమర్చి, దాని ద్వారా వాగులో చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలింది. ఈ ఘటనలో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు .మృతుడి భార్య పల్లపు ఉమా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు రాయికల్ ఏఎస్ఐ సైఫుద్దీన్ తెలిపారు. ఈ ఘటనతో ఇటిక్యాల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. అక్రమ పద్ధతుల్లో కరెంట్ వినియోగించి చేపలు పట్టడం ప్రాణాపాయానికి దారితీస్తుందని, ఇటువంటి చర్యలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు.

# ట్రాక్టర్ ఓనర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గ్రామ దేవత నల్ల పోచమ్మకు బోనం సమర్పణ



**రాయికల్, జూన్ 11 (ప్రజా జ్యోతి)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో ట్రాక్టర్ ఓనర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గ్రామ దేవత శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించారు. గ్రామ ప్రజల సుఖశాంతులు, పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు మాట్లాడుతూ గ్రామ సంప్రదాయాలను పరిరక్షించడంతో పాటు ఐకమత్యానికి ప్రతీకగా ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ ఓనర్స్ యూనియన్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.